క్లుప్తంగా

సీజేఐపై దాడి దుర్మార్గం


ఏఎస్ఆర్ నగర్ వద్ద నిరసన తెలుపుతున్న నేతలు

టి.నరసాపురం: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. మంగళవారం మండలంలోని ఏఎస్ఆర్ నగర్‌లో న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై బూటుతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. సీజేఐపై దాడి ముమ్మాటికి రాజ్యాంగంపై దాడే అని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి తెగబడ్డారంటే సామాన్య ప్రజలకు రక్షణ ఏముంటుందన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.

స్వాములకు అన్నసమారాధన


గుర్వాయిగూడెంలో భిక్షను స్వీకరిస్తున్న మాలాధారణ స్వాములు

జంగారెడ్డిగూడెం: మండలంలోని గుర్వాయిగూడెం శ్రీహరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయంలో స్వాములకు నిర్వహిస్తున్న అన్నసమారాధన కార్యక్రమం కొనసాగుతుంది. ఆరో రోజు కార్యక్రమానికి దాతలుగా తూర్పు పిప్పర్రు గ్రామానికి చెందిన తానేటి శ్రీనివాసరావు, సైపురెడ్డి శ్రీనివాస్, వానపల్లి బాలాజీ, సకినాల ఆదినారాయణ వ్యవహరించినట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ చిన్ని వాసుస్వామి, గుంట్ల వెంకటేశ్వరరావు, కొల్లేపర కృష్ణారావు, తమ్మన వెంకటేశ్వరరావు, నెక్కలపాటి సూర్యచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

బయ్యనగూడెంలో వాల్మీకి జయంతి


వాల్మీకి జయంతిని నిర్వహిస్తున్న భజన సమాజ సభ్యులు

కొయ్యలగూడెం: వాల్మీకి జయంతిని మండలంలో బయ్యన్నగూడెం పెద్ద రామాలయం ఆలయం వద్ద వెంకటేశ్వర భజన సమాజం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వెంకటేశ్వర భజన సమాజం వారిచే విద్యా సామగ్రిని వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, ఆరేటి ఏసుబాబు, బాలం వెంకటరామయ్య, కటిక రాధాకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కాటంరెడ్డి సూర్యనారాయణ, తాడి సాయిబాబా, తిరుమలశెట్టి గంగాధరం, కలవగంటి శివ, భోగరాజు రమేష్, కోటపోతుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే సంఘ ధ్యేయం


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నేతలు

జంగారెడ్డిగూడెం: రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఏపీ రైతు సంఘం కృషి చేస్తోందని ఆ సంఘ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. స్థానిక యూటీఎఫ్ భవనం హాలులో ఈ నెల 30, 31 తేదీల్లో జంగారెడ్డిగూడెంలో నిర్వహించే ఏపీ రైతు సంఘం జిల్లా 23వ మహాసభల నిర్వహణ కమిటీ సమావేశం ఆ సంఘ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రైతు సంఘం జిల్లా మహా సభల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిరిబత్తుల సీతారామయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ పసల సూర్యారావు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ

లింగపాలెం: మండలంలోని ధర్మాజీ గూడెం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి వైస్ ఎంపీపీ మట్టా సురేష్‌బాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ నిధుల నుంచి రూ.6 లక్షలతో పనులు చేపట్టినట్లు సురేష్‌బాబు తెలిపారు. ధర్మాజీగూడెం మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వరప్రసాద్, రాష్ట్ర వైఎస్సార్ సీపీ వలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శి ముసునూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మోరంపూడి జగన్, ఉప్పలపాటి గోపి, మేకల రాజు పాల్గొన్నారు.

ఆందోళన బాట పట్టిన ఆశా వర్కర్లు


టి.నరసాపురం: ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు


చింతలపూడి: ధర్నా నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు


కుక్కునూరు: పీహెచ్‌సీ వద్ద నిరసన తెలుపుతున్న ఆశా వర్కర్లు

పీహెచ్‌సీల వద్ద ఆశా వర్కర్ల ధర్నా

టి.నరసాపురం: ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో విస్తృత పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆశా వర్కర్ల సంఘం మండల కమిటీ అధ్యక్షురాలు యలమంచిలి విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలన్నారు. అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, మరణించిన ఆశా వర్కర్లకు దహన సంస్కారాల నిమిత్తం రూ.20 వేలు చెల్లించాలన్నారు. ప్రతి ఒక్కరికీ 5జీ మొబైల్స్, సిమ్ కార్డులు ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలన్నారు. అంతేకాక నాణ్యమైన యూనిఫామ్‌లు, పీహెచ్‌సీకి వెళ్లిన ప్రతి సారి టీఏ, డీఏల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అదనపు నియామకాలు ప్రభుత్వమే చేయాలన్నారు. సీఐటీయూ నాయకులు అనుమోలు మురళి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

చింతలపూడి: రాఘవాపురం, యర్రగుంటపల్లి పీహెచ్‌ల వద్ద రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశా కార్యకర్తలు మంగళవారం ధర్నా నిర్వహించారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు పుష్పరాణి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. చింతలపూడి మండల సీఐటీయూ కన్వీనర్ నత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలన్నారు. రాఘవాపురం పీహెచ్‌సీ వద్ద యూనియన్ నాయకురాలు పుష్ప రాణి, యర్రగుంటపల్లి పీహెచ్‌సీ వద్ద అశ యూనియన్ జిల్లా నాయకురాలు సీహెచ్ పుణ్యవతి, బి.సరళ, అశ్వినీ, సంపూర్ణమ్మ తదతరులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

కుక్కునూరు: ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేసి, పని భారం తగ్గించాలని సీఐటీయూ మండల కన్వీనర్ యర్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుక్కునూరు, అమరవరం పీహెచ్‌సీల వద్ద ధర్నా చేసి, ఆసుపత్రి సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం కోసం ప్రతి రోజు వాళ్ల ఇంటికి వెళ్లి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకుంటూ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా చాలీచాలని జీతాలతో ఆశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో ఆశా యూనియన్ కార్యదర్శి కాక బాపనమ్మ, అర్ధ నాగమణి, సునీత, సరస్వతి, సరోజిని, మిడియం ఆదెమ్మ, రమణ, మార్తమ్మ, కుమారి, స్వర్ణలత, ఈశ్వరమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలను ఆదుకోవాలి

ద్వారకాతిరుమల: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు కావొస్తున్నా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చకపోవడం దారుణమని ఆశా కార్యకర్తలు ద్వారకాతిరుమల, సీహెచ్ పోతేపల్లిలోని పీహెచ్‌సీల వద్ద మంగళవారం ఆందోళనలు చేపట్టారు. అనంతరం వైద్యాధికారులకు వినతి పత్రాలను అందించారు. కార్యక్రమంలో కె.ధనలక్ష్మి, కె.సుధారాణి, ఎ.లలిత, పద్మ, శైలు తదితరులు పాల్గొన్నారు.

జేపీ సేవలు మరువలేనివి

జంగారెడ్డిగూడెం: లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ సేవలు మరువలేనివని పలువురు వక్తలు అన్నారు. ఆయన వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జేపీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు పాదిలి ఫణిశర్మ, సెక్రటరీ వేములపూడి నాగరాజు, ట్రెజరర్ బవిరిశెట్టి మురళీకృష్ణలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక చిట్టూరి గణేశ్వరరావు టౌన్‌హాల్‌లో నిర్వహించే టోర్నమెంట్ 8వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందని, పాల్గొనదలిచినవారు సింగిల్స్ రూ.100, డబుల్స్ రూ.200 ఎంట్రీ ఫీజు చెల్లించి 8వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు రిజిస్ట్రేషన్ చేయిచంకోవాలన్నారు. విజేతలకు డబుల్స్ ప్రథమ రూ.5999, ద్వితీయ రూ.3999, సింగిల్స్ ప్రథమ రూ.3999, ద్వితీయ రూ.1999 నగదు బహుమతి అందిస్తారన్నారు.

10న బహిరంగ వేలం

జంగారెడ్డిగూడెం: ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పలు ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన 15 వాహనాలను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఈ నెల 10వ తేదీన బహిరంగ వేలం వేయబడునని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనుబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో పాల్గొనదలచిన వారు ముందుగా ధరావతు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ 9618521855, ఎస్సై 9963463363 నంబర్లలో సంప్రదించాలన్నారు.

జీఎస్టీపై అవగాహన కలిగి ఉండాలి

లింగపాలెం: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలరాయనగూడెంలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జీఎస్టీ శ్లాబ్ రేట్ల తగ్గింపుపై విద్యార్థులకు అవగాహన కల్పించి ఈ అంశంపై వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు జి.రామచంద్ర ప్రసాద్, బి.వెంకటరెడ్డి, కె.చంటిబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన

కామవరపుకోట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసరావు అధ్యక్షతన జీఎస్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులతో పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.ఉషారాణి, కె.ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, బి.రాజు, పి.ఏడుకొండలు, ఎం.విజయ కృష్ణ పాల్గొన్నారు.

నూకాలమ్మ ఆలయంలో చండీహోమం


108 చీరల అలంకరణలో నూకాలమ్మ


ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం నూకాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. శరత్కాల పూర్ణిమ పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో చండీహోమం నిర్వహించి, మహా పూర్ణాహుతి సభక్తి పూర్వకంగా నిర్వహించారు. అర్చకులు మాట్లాడుతూ 15 రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు పూర్ణాహుతితో సంపూర్ణమయ్యాయన్నారు. ఆలయకమిటీ చైర్మన్ రాజాన సత్యనారాయణ (పండు) సారథ్యంలో చైర్మన్ రొంగల నాగేశ్వరావుతో కూడిన ఆలయ కమిటీ సభ్యులు, శ్రీనూకాంబికా సేవా బృందం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నసమారాధన నిర్వహించారు. అలాగే అమ్మవారికి అష్టోత్తర శత నామార్చనతో నామానికి ఒక చీర చొప్పున 108 చీరలతో చేసిన విశేష అలంకరణ భక్తుల దర్శనార్థం ఈ నెల 10వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త తిప్పభట్ల రామకృష్ణ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్లూరి రామకృష్ణ, పోలుపర్తి రాము, గాలి నూకరాజు, చిట్లూరి సర్వేశ్వరరావు, నౌడు సత్య నూకరాజు, జీవీకేఎస్ రాజు, చొప్పెర్ల లక్ష్మీనారాయణ, చింతకాయల అచ్చిరాజు, బేకరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

జంగారెడ్డిగూడెం: స్థానిక ఛత్రపతి శివాజీ త్రిశత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.ప్రసాద్‌బాబు అధ్యక్షతన సూపర్ సేవింగ్స్ జీఎస్టీ 2.0 అంశంపై విద్యార్థులకు వ్యాస రచన, పోస్టర్ ప్రదర్శన పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ బదరీనారాయణ, జి.వెంకట్ లాల్, జే.రాజా శ్రీకాంత్, ఎస్.వినయ్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం తనిఖీ


ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న సూపరింటెండెంట్

జంగారెడ్డిగూడెం: ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని మంగళవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి.పాండురంగారావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి, కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాండురంగారావు జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలోని జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో నాటుసారాకు సంబంధించిన సమాచారం సేకరించాలని ఎక్సైజ్ సీఐ శ్రీనుబాబును ఆదేశించారు. అలాగే ఎన్‌డీపీ మద్యం, కల్తీ మద్యంపై నిఘా ఉంచాలని సూచించారు. అనంతరం సర్కిల్ పరిధిలోని తాటియాకులగూడెం సరిహద్దు చెక్‌పోస్టుకు వెళ్లి తనిఖీలు నిర్వహించి, సిబ్బందికి అక్రమ మద్యం రవాణాపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ కె.శ్రీనుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి చేయాలి


గోలి చంద్రశేఖర్‌రెడ్డిని సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

చింతలపూడి: స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా పార్టీని బలోపేతం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శిగా నియమితులైన గోలి చంద్రశేఖర్ రెడ్డిని చింతలపూడి పట్టణ వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి చిలుకూరి జ్ఞానారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కొప్పుల నాగేశ్వరరావు, కె.చండీప్రియ, తుమ్మూరి వెంకటరామిరెడ్డి, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, ఆతుకూరి సుబ్బారావు, పి.మాధవరెడ్డి, ఎం.ఇమ్మానుయేలు, ఎస్.కాంతారావు, గోలి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మారణ హోమాన్ని నిలుపుదల చేయాలి


నిరసన ర్యాలీ చేస్తున్న ముస్లింలు

జంగారెడ్డిగూడెం: ఇజ్రాయిల్‌లో కొనసాగిస్తున్న మానవ మారణ హోమాన్ని వెంటనే నిలుపుదల చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పి.ప్రసాద్ డిమాండ్ చేశారు. పాలస్తీనాలో అమాయక ప్రజలను గత రెండు సంవత్సరాలుగా బాంబులు వేసి చంపేస్తున్న ఇజ్రాయిల్ వైఖరిని ఖండిస్తూ దేశ వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు పట్టణంలో సభ నిర్వహించారు.

కుల ధృవీకరణ పత్రం కోసం దీక్ష

బుట్టాయగూడెం: మండలంలోని అచ్చియ్యపాలేనికి చెందిన కుంజా ప్రణీత్ అనే యువకుడు తన కుటుంబ సభ్యులతో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టాడు. ఈ దీక్షకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంజా ప్రణీత్ గత 14 సంవత్సరాలుగా కుల ధృవీకరణ పత్రం కోసం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా మంజూరు చేయడం లేదని ఆరోపించారు. అలాగే ఆధార్ కార్డులో కూడా నమోదు కావడం లేదన్నారు. దీని వలన ప్రణీత్ అనేక ఇబ్బందులు పడుతున్నానని ఇప్పటికైనా కుల ధృవీకరణ పత్రం మంజూరు చేయాలని కోరారు.

కూరగాయ విత్తనాల పంపిణీ


కూరగాయ విత్తనాలను పంపిణీ చేస్తున్న శాస్త్రవేత్తలు


పోలవరం రూరల్: అరటి తోటలో కూరగాయ విత్తనాలు పండించి అభివృద్ధి సాధించాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఇ.రేఖ తెలిపారు. పోలవరం మండలం కొంఢ్రుకోట పునరవాస కేంద్రంలో కుటుంబాలకు కృషి విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో స్థానిక ఐటీడీఎస్ సంస్థ సహకారంతో 10 రకాల కూరగాయ విత్తనాలను పంపిణీ చేశారు. విత్తనాలను న్యూఢిల్లీ నుంచి రప్పించారు. పెరటిలో కూరగాయలను పండించి సొంతంగా వాడుకుంటూ ఇతరులకు విక్రయించుకోవచ్చని పేర్కొన్నారు. గతంలో నాటు కోళ్లను పంపిణీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త బి.పెదబాబు మాట్లాడుతూ సాయిల్ టెస్టింగ్ చేశామన్నారు. వాటికి వాడే మందులు పిచికారీ చేసే విధానం తెలిపారు. శాస్త్రవేత్త ఎ.దేవీ వరప్రసాద్ రెడ్డి, ఐటీడీఎస్ సంస్థ డైరెక్టర్ జి.అనిల్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ గ్రామాలను దత్తత తీసుకుని నిర్వాసితులకు ఆర్థికంగా ఏ విధంగా ఎదగాలనే విషయాలకు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గంగు రామలక్ష్మి, మిడియం కన్నపరాజు దొర, సున్నం రాజేష్, మేదె పెదముక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

డాగ్ స్క్వాడ్ తనిఖీలు


డాగ్ స్క్వాడ్‌తో విస్తృత తనిఖీలు చేస్తున్న పోలీసులు

జంగారెడ్డిగూడెం: అనుమానాస్పద కార్యకలాపాలను అరికట్టే లక్ష్యంతో జంగారెడ్డిగూడెంలో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు సీఐ ఎంవీ సుభాష్ తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో డాగ్ స్క్వాడ్ బృందం మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎంవీ సుభాష్ మాట్లాడుతూ ఎస్పీ కేపీఎస్ కిషోర్ ఆదేశాల మేరకు డీఎస్పీ యు.రవిచంద్ర పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం పట్టణంలో తనిఖీలు నిర్వహించామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అనుమానాస్పద కార్యక్రమాలు అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు. ప్రధానంగా జంగారెడ్డిగూడెం బస్ స్టాండ్ పాటు పరిసర ముఖ్య ప్రాంతాలలో ఈ తనిఖీలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై షేక్ జబీర్, సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌కు సత్కారం


విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ నాగును సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు

జంగారెడ్డిగూడెం: విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన స్థానిక బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మోడేపల్లి నాగుని వారాహీ సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. శ్రీ వారాహీ 24 క్రాఫ్ట్స్ మూవీ వెల్ఫేర్ అసోసియేషన్ స్థానిక కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు, సినీ డైరెక్టర్ బి.ప్రసాదరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మరింతగా ఎదగాలని ప్రజలకు విస్తృత స్థాయిలో సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ సలహాదారు నాగిరెడ్డి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆకుల బాలు, కార్యదర్శి దాసరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు కనీస వేతనం ఇవ్వాలి

ద్వారకాతిరుమల: వీవోఏలకు కనీసవేతనం రూ.26 వేలు అందించాలని వీవోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ.నిర్మలాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కల్యాణ మండపంలో మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వెలుగు వీవోఏల సంఘం, మెప్మా ఆర్పీల ఏలూరు జిల్లా మహా సభ లు నిర్వహించారు. మిడ్‌డే మీల్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి, షేక్ సుభాషిని పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక


కొయ్యలగూడెం: రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన బయ్యన్నగూడెం విద్యార్థులు


కామవరపుకోట: రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కొయ్యలగూడెం: రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్లు బయ్యన్నగూడెం జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం కె.రవికుమార్ మంగళవారం పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ సెలక్షన్లలో భాగంగా సెలక్టర్లు వీరిని ఎంపిక చేశారు అన్నారు. హ్యాండ్ బాల్ అండర్-14 విభాగంలో ఎన్.సత్యవరలక్ష్మి, జి.లోకేష్, టి.శివనాగశ్రీనివాస్. రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారన్నారు. గతంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీలలో వీరు కనపరిచిన ప్రతిభను ప్రాతిపదికగా తీసుకుని రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

కే.కోట విద్యార్థులు..

కామవరపుకోట: రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్యామలాదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఏలూరు ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ అండర్-14, అండర్-17 విభాగంలో పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు.

యడవల్లి విద్యార్థులు..

రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఈస్ట్ యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి.రవి తెలిపారు. సోమవారం ఏలూరు ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి తైక్వాండో పోటీలలో అండర్-17 విభాగంలో పాఠశాలకు చెందిన ఎం.హేమంత్, జి.వెంకటేశ్వరరావు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికై నట్లు ఆయన తెలిపారు.

తైక్వాండోలో హర్షవర్ధన్ ప్రతిభ


విద్యార్థి హర్షవర్ధన్

జంగారెడ్డిగూడెం: అండర్-14 త్వైకాండో పోటీల్లో జంగారెడ్డిగూడెం విద్యార్థి గజ్జవల్లి హర్షవర్ధన్ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఏలూరులో నిర్వహించిన ఈ పోటీల్లో 38-41 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ నెల 11, 12 తేదీల్లో బాపట్ల జిల్లా రేపల్లె మండలం పేటేరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. హర్షవర్ధన్ స్థానిక ప్రతిభ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నాడు. ఈ వివరాలను ప్రిన్సిపాల్ కె.సరోజారెడ్డి మంగళవారం వెల్లడించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి హర్షవర్ధన్‌ను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ద్వారకాతిరుమల: స్థానిక టీటీడీ కాంప్లెక్స్ వద్ద రోడ్డు మధ్యలో డివైడర్‌ను మంగళవారం రాత్రి బుల్లెట్ బైక్ ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలు పాలయ్యారు. స్థానికుల కథనం మేరకు కామవరపుకోట మండలం కొమ్ముగూడేనికి చెందిన మానుకొండ నవీన్, బి.రఘు ద్వారకాతిరుమల నుంచి బుల్లెట్ బైక్‌పై స్వగ్రామానికి వెళుతున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చే సరికి వేగంగా వెళుతున్న బైక్ ఒక్క సారిగా అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మానుకొండ నవీన్ కాలు విరిగిపోగా, రఘు చేతికి తీవ్ర గాయమైంది. హుటాహుటీన స్థానికులు క్షతగాత్రులను పీహెచ్‌సీకి తరలించారు. వైద్యుడు ప్రవీణ్ కుమార్ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.